www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 177 | మంగళవారం, మార్చి 19 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## గవర్నర్ తమిళిసై
# రాజీనామా

**- ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు - రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ**
**- రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ**

**హైదరాబాద్,క్విక్ టుడే :** గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురా లిగా తమిళసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితుల య్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్య తలు చేపట్టారు. తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమా చారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా



ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు

మిగతా 3లో...

## లోక్ సభ ఎన్నికలకు
# కట్టుదిట్టమైన భద్రత

**- ఎన్నికల నిబంధనల మీద అన్ని స్థాయిల సిబ్బందికి అవగాహన కల్పించేలా చర్యలు**
**- రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపీఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపిలు, ఇతర అధికారులతో వీడియో సమీక్షా సమావేశం**





**హైదరాబాద్, క్విక్ టుడే :** త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపి మరియు ఇతర అధికారులతో వీడియో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలనీ, ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి

మిగతా 3లో...

## బిఆర్ఎస్‌లో చేరిన
# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్,మార్చి18 క్విక్ టుడే :** ఎట్టకేలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ కు గులాబీ కండువా కప్పిన కెసిఆర్ పార్టీలోకి ఆహ్వానిం చారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో పలువురు నేతలు చేరారు. ఈ మేరకు తెలంగాణ భవన్ నుంచి నేరుగా గజ్వేల్‌లోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు భారీ ర్యాలీగా చేరుకున్నారు. గజ్వేల్ లోని ఎర్రవెల్లి కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. తెలంగాణ భవన్‌కు వెళ్లేముందు ప్రొపెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. . తన రాజకీయ భవితవ్యంపై వందలాది మంది అభిమానులు, శ్రేయోభిలాషులతో మేధోమధనం జరిపిన తర్వాత.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

మిగతా 3లో...

## తెలంగాణలో
# టెన్త్ పరీక్షలు ప్రారంభం

**నిముషం గడువు ఎత్తేసిన బోర్డు**
**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**



**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమ వారం ప్రారంభ మయ్యా యి. 18నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగను న్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి టెన్త్ పరీక్షలు మొదలయ్యాయి. ఇప్పటికే పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ ఏడాది 5.05 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈసారి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతి ఇస్తామని అధికారులు తెలపడంతో విద్యార్థులుఉ ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్ష కేద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ఒకరు చొప్పున 2,676 చీఫ్ సూపరిటెండెంట్‌లను నియమించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 30000 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను అధికారులు మానిటర్ చేయనున్నారు. మాస్ కాపీ చేసిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులు సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది. పరీక్ష కేంద్రాల చుట్టూ నో మొబైల్ జోన్ ఏర్పాటు చేశారు. పదోతరగతి విద్యార్థులకు టీఎస్ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పిస్తోంది.

మిగతా 3లో...

## నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం

**హాజరుకానున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,క్విక్ టుడే :** నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఆదివారం రాహుల్ న్యాయ్ యాత్ర ముగింపు సభలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. అటు నుంచి నేరుగా ఢిల్లీకి వెళ్లారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సీడబ్ల్యూసీ, సీఈసీ మీటింగ్ లో పాల్గొననున్నారు. కాగా.. ఈ సమావేశంలో లోక్ సభ అభ్యర్థుల ఎంపిక.. తదుపరి అంశాలపై చర్చించనుంది. ఇప్పటికే తెలంగాణ నుంచి తొలి జాబితాలో కాంగ్రెస్ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన 13 మంది అభ్యర్థుల ఎంపికపై చర్చించనుంది. అయితే.. రేపటి సీఈసీ సమావేశంలో అభ్యర్థులను ఫైనల్ చేయనున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆమోదించనున్నారు. అలాగే.. ఎన్నికల ప్రచారం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ హైకమాండ్ నేతలకు దిశానిర్ధేశం చేయనున్నారు.

## లిక్కర్ స్కామ్‌లో కవితే కీలక
# సూత్రధారి

**దర్యాప్తు సంస్థ ఇడి సంచలన వివరాలు వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి18క్విక్ టుడే :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యక్తి అని తేలింది. దర్యాప్తు సంస్థ ఇదే విషయాన్ని ప్రకటించింది. కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్ ,చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాలో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని, మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో పాటు పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఈడీ పేర్కొంది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం



కలిగించాని ప్రకటనలో తెలిపింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఈడీ ప్రకటించింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఆప్ అగ్రనేతలైన అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియాలతో కలిసి ఎంఎల్సీ కవిత కుట్ర పన్నినట్టు దర్యాప్తులో వెల్లడైందని వివరించింది. అనుమతుల కోసం ఆప్ నేతలకు ఆమె రూ.100 కోట్లు చేరవేశారు. అవినీతి, కుట్రల ద్వారా చిన్న వ్యాపారుల నుంచి

మిగతా 3లో...

## తెలంగాణ వికాసం కోసం
# బిజెపికి ఓటేయండి

**జగిత్యాల సభలో ప్రధాని మోడీ**



**జగిత్యాల,మార్చి18క్విక్ టుడే :** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయా లని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధి లోని జగిత్యాలలో జరిగిన విజయ సంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13 న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు.

మిగతా 3లో...

## ఎన్నికల్లో
# ఇసి నిబంధనలు

**రోజువారీ ఖర్చులు తెలపాల్సిందే**




వివరాలు 2లో

# నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం రూ.1000 కోట్లు కేంద్రం మంజూరు చేయాలి

### సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి



**నాచారం మార్చ్ 18, క్విక్ టుడే :** నూతన హైకోర్టు భవన సముదాయం నిర్మాణం గూర్చి కేంద్ర ప్రభుత్వం 1000కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నీ కోరారు. నైజాం ప్రభుత్వం కాలంలో నిర్మించిన భవన నిర్మాణం ఇప్పుడు పాత పడి పోయిందని అన్ని సక ల సదుపాయాలు సౌకర్యాలతో కూడిన నూతన హైకోర్టు భవన నిర్మాణం నూతన , ఆధునాతన మెషినరీ తో నిర్మించి జడ్జీలుకు,ప్రజలకు న్యాయవాదులకు అందు బాటులో కి తీసుకు రావాలని , వరంగల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని , ఏటూరు నాగారం/వెంకటాపురం లో జ్యుడి సి యల్ కోర్టు ఏర్పాటు చేసి అందు బా తులో కి తేవాలని తద్వారా ప్రజలకు న్యాయం త్వరిత గతిని చేకూరు తుందని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# కీసర ఎంఆర్వో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కీసర ఎమ్మార్వో ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు అడిగిన విషయం పై సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో లేవనెత్తిన అంశంపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీవో తో ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అందులో భాగంగా ఏ రమేష్, జూనియర్ అసిస్టెంట్ డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని విచారణలో నిర్ధారణ అయినందున , ఏ.రమేష్, జూనియర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది. ఎ.రమేష్ గతంలో కామారెడ్డిలో వీఆర్ఏగా పనిచేశారు. వీఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్ గా కన్వర్ట్ చేసి కీసర ఎమ్మార్వో కార్యాలయానికి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.

# బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి

### బ్యాంకర్ల సమావేశంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** లోకసభ ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని బ్యాంకర్ల సమావేశంలో మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వి సి హాల్ లో ఎన్నికల వ్యయమానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్దేశించారు. నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యు ఆర్ కోడ్ ను తప్పని సరిగా చూపించాలని కలెక్టర్ అన్నారు. నగదు లావాదేవీలు, రవాణ చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్ధేశించారు. అలాగే యాభై వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జతచేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగా నివేదిక సంబంధిత ఎల్డీఎమ్లకు అందచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గం మీడియా సెంటర్ ప్రారంభం







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికలు వెలువడిన నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజిగిరి -07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్ ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం సి ఎం సి పనితీరును సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సంబందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నాగాంజలి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటలపై రైతు నేస్తం పై వీడియో కాన్ఫరెన్స్

**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని రైతులు అందరు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతు వేదికల నుండి రైతులతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు నేరుగా మాట్లాడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు వేదిక గుండాల నందు సమావేశం నిర్వహించబడును ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రస్తుతం 1).వరి పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి డాక్టర్ బి శ్రీనివాస్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల గారు రైతులకు వివరిస్తారు అనంతరం రైతుల యొక్క సందేహాలను తీర్చడం జరుగుతుంది. తరువాత 2).ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువలు గూర్చి డాక్టర్ రాజశేఖర్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం వివరించడంతోపాటుగా రైతుల సందేహాలను తీర్చడం జరుగుతుంది. చివరగా 3).వేసవిలో వివిధ కూరగాయపంటల్లో వాడదగు పురుగుమందుల వివరాల గూర్చి డాక్టర్ కే కవిత ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎంటమాలజీ వివరిస్తారు. తదుపరి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుంది చివరగా ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్లో రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమగు వీడియో కాన్ఫరెన్స్ టాపిక్ ల గూర్చి చర్చించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వివిధ పంటలకు సంబంధించిన సాగు పద్ధతులను నేర్చుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.



# మోదీ నాయ కత్వంలో ఎన్డీయే హాట్రిక్ ఖాయం

### న్యాయవాదుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 18, క్విక్ టుడే :** వికసిత్ భారత్ పేరుతో భారత దేశం అభివృద్ధికి న్యాయ వాదుల సలహాలు, సూచనలు, అనుభవాలు తెలియపరచాలని కోరుతూ బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయ వాదుల సమావేశం హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశ కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయ కత్వం లో మూడవ సారి 400 సీట్లతో ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ అధికారం చేపట్టబోతోందని, బీజేపీ దానికి తగ్గట్టుగా కసరత్తు చేస్తుందని తెలిపారు. తమిళనాడు లో కేరళ, కర్ణాటక రాష్ట్రంలో అధిక సీట్లు వస్తాయని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 10 లక్ష ల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ లకు నిధుల కేటాయింపు ప్రధాని మోడీ చేశారని తెలిపారు. ఏబుల్ లీడర్షిప్ స్టేబుల్ గవర్నమెంట్ పీఎం మోడీ అందించారని తెలిపారు. నిజాయితీ గల నీతి గల ఉగ్రవాద దాడుల రహిత పాలన మోడీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీ లక్ష్మణ్, బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి, రాష్ట్ర బీజేపీ లీగల్ సెల్ చైర్మన్ రామా రావు, హై కోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాది లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి పిట్ట పార్థసారథి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

# ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### మల్కాజ్గిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గానికి జరుగనున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో భాగంగా పోలీస్, ఎక్సయిజ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, అడిషనల్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల తో సమావేశమై సి విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందిస్తూ ఆ ప్రాంత ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి నోడెల్ అధికారికి అందించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వి సి హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నియమావళిని ఉల్లంగిస్తే తీసుకునే చర్యల పై అవగాహనా కలిగి ఉండాలన్నారు. సివిజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో ఆధారాలు సేకరించాలన్నారు. సీజ్ చేసిన డబ్బులు, వస్తువులను %జూమీా% యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం వంటి తదితర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద వీడియో గ్రఫీ చిత్రీకరణ చేయాలన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఎన్నికలు ప్రక్రియ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలన్నారు, సరైన ఆధారాలు లేని డబ్బులు, ఆభరణాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచి పంచనామా ప్రక్రియ పూర్తైన తరువాత అప్పగించాలన్నారు.ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. తనిఖీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, కూకట్ పల్లి జోన్ జి హెచ్ ఎం సి జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్, సికింద్రాబాద్ జోన్ జి హెచ్ ఎం సి జోనల్ కమీషనర్ రవి కిరణ్, ఎల్ బి నగర్ జి హెచ్ ఎం సి జోనల్ కమీషనర్ ముకుంద్ రెడ్డి, అడిషనల్ డి సి పి సత్యనారాయణ, ఏ సి పి హన్మంతరావు, పోలీస్ ఎక్సైజ్ అధికారులు నవీన్ కుమార్, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఆర్డీఓ మల్కాజ్గిరి శ్యామ్ ప్రకాష్, ఏ ఆర్ ఓ లు, అడిషనల్ ఏ ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఎన్నికల్లో పాత్రికేయులు సహకారం అందించాలి

## మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే** : భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలని మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కోరారు. జిల్లాలో మల్కాజిగిరి -07 నియోజకవర్గం సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓటరు జాబితా ప్రకారం 8 ఫిబ్రవరి 2024 నాటికి 37 లక్షల 28 వేల 417 మంది ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇందులో 15117 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 26119 మంది దివ్యా%శీ%గులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 3200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హెూర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిపి ఆర్ ఓ అరుంధతి, వివిధ పత్రికల పాత్రికేయులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ - రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే** : భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కోరారు. సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హెూర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ హరిప్రియా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై ఎస్ గౌడ్, బి జె పి మండల్ అధ్యక్షులు యాదగిరి, టి డిపి జిల్లా ప్రెసిడెంట్ అశోక్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ అంతగాళ్ల అశోక్, పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా నిర్వహించారు గుండాల మండలం లోని కస్తూర్బా మోడల్ స్కూల్ తో పాటు పెద్ద పడిశాల వస్తా కొండూర్ సుద్దాల వెల్మజాల అనం తా రం గుండాల గ్రామాలకు సంబంధించిన పదో తరగతి విద్యార్థులు మొత్తం అన్ని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మీడియం చదువు తున్న విద్యార్థుల పరీక్షలకు హాజరయ్యారు ఒక విద్యార్థి హాజరు కాలేదని పరీక్షా నిర్వహణ అధికారి దుర్గ ప్రసాద్ తెలిపారు. ఇందులో బాలికలు 146 అబ్బాయిలు 122 విద్యార్థులు 267 హాజరయ్యారు పాఠశాల ప్రదేశం పోలీస్ పర్యవేక్షణలో 144 సెక్షన్ విధించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. జిరాక్స్ సెంటర్ల ను బందు చేయించి వంద మీటర్ల దూరంలో ప్రజలు ఉండకుండా ఎస్సై యాకన్న పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

(మొదటి పేజీ తరువాయి)

## లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు మరియు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటు, పోలింగ్ స్టేషన్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలను సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, అడిషనల్ డీసీపీ %ంఎ% రఫిక్, ఎలక్షన్ సెల్ అడిషినలల్ డీసీపీ శ్రీనివాస్ కుమార్, ఏసిపి శ్రీధర్ రెడ్డి, ఏసిపి నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూగజీవాల సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలోని పాచిల్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పశువైద్య శిబిరాన్ని వెటర్నరీ డాక్టర్ ప్రత్యూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ సీజన్లో వచ్చే గాల్ కుంటి వ్యాధి నివారణ కోసం శక్తికాలను రైతులు సద్విని చేసుకోవాలని అన్నారు ప్రతి గ్రామంలో చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని దీన్ని రైతులు అందుబాటులో ఉండి మీ పశువులకు ఈ టీకాలు వేయించి ఈ సీజన్లు వచ్చే వ్యాధులు నివారణ కోసం కృషి చేయాలని అన్నారు సుమారుగా 180 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ప్రవీణ్, గోపాలమిత్రులు గోవింద్, నరేష్, శేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఏ నిర్ణయం తీసుకున్నా తన వెంటే నడుస్తానని మాట ఇచ్చిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు. తెలంగాణ విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వం, రాజ్యాంగ రక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం ఇవాళ కేసీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరానన్నారు. ప్రజల కలలను నిజం చేసే దిశగా పయనిస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఎంపీ ఎలక్షన్లు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠాన్ని అందించిన కారు జోరుకు గతేడాది జరిగిన ఎన్నికల్లో హస్తం బ్రేకులు వేసింది. అప్పటి నుంచి బీఆర్ఎస్ పరిస్థితి మరింత కష్టతరంగా మారింది. సీనియర్ నేతలు పార్టీ మారడం, పార్టీ మారతారన్న ఊహాగానాల మధ్య నేడు కీలక ఘట్టం నెలకొంది. బీఎస్పీకి రాజీనామాచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఅర్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరారు. పరిస్థితులకు అనుగుణంగా కొత్త దారిని వెతుక్కోవాల్సి వచ్చిందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ పోటీ చేయనున్నారు. తెలంగాణలో తన నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా బీఎస్పీ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందేనని ఇదే తాను నమ్మిన ధర్మం అని అన్నారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షురాలు మాయావతికి ధన్యవాదాలు తెలిపారు. బహుజనుల అభివృద్ధి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో కవితే కీలక సూత్రధారి

డబ్బుని సేకరించి ఆప్ నేతలకు చేరవేశారని అని ఈడీ వివరించింది. ఈ కేసులో ఇప్పటివరకు 1 ప్రాసిక్యూషన్ ఫిర్యాదు, 5 అనుబంధ ఫిర్యాదులను దాఖలు చేశామని ఈడీ వివరించింది. 24 జనవరి 2023 నుంచి 3 జులై 2023 మధ్యకాలంలో రూ.128.79 కోట్లను తాత్కాలికంగా అటాచ్ చేశామని వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మార్చి 15న కవిత ఇంట్లో ఈడీ, ఐటీ అధికారులు సోదాలు చేసి, కవితను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈడీ అధికారులు ఏడు రోజుల రిమాండ్ లో ఉన్న కవితను విచారణ చేస్తున్నారు. కవిత నివాసంలో రైడ్ జరుగుతున్న సమయంలో ఆమె బంధువులు, సన్నిహితులు ఆటకం కలిగించారని ఈడీ అధికారులు అన్నారు. కవిత ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి లిక్కర్ పాలసీ అమలు, రూపకల్పనలో అవినీతికి పాల్పడ్డారని వివరించారు.

## గవర్నర్ తమిళిసై రాజీనామా

లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది.

**తెలంగాణను వదిలి వెళ్లడం బాధగానే ఉంది**

తెలంగాణను వదిలి వెళ్లడం కొంత బాధగానే ఉన్నా..ప్రజాసేవ కోసం వెళ్లక తప్పడం లేదని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర్ రాజన్ వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనామాపై తమిళిసై స్పందించారు.

# ఎన్నికల్లో ఇసి నిబంధనలు

## రోజువారీ ఖర్చులు తెలపాల్సిందే

**న్యూఢిల్లీ,మార్చి18:** లోక్‌సభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ తేదీలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఎన్నికల వేడి రాజుకుంది. అభ్యర్థుల ప్రకటనతో ప్రధాన పార్టీలు తలమునకలయ్యాయి. గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నాయి. ఎన్నికలు అనగానే ఎంతో వ్యయంతో కూడుకున్న వ్యవహారం. ఒక్కో అభ్యర్థికి లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుంది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మార్గదర్శకాలు విడుదల చేసింది. లోక్‌సభ అభ్యర్థులెవరూ రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయరాదని అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థి నామినేషన్ దాఖలుతో పాటు రోజువారీ ఎన్నికల ఖర్చులను డైరీలో నమోదు చేయాలి. ఎన్నికల క్రతువు పూర్తయ్యేంత వరకు అన్ని లెక్కలను రాసుకోవాలి. ఓటర్ల సంఖ్య ఆధారంగా ఈసీ గరిష్ఠ వ్యయ పరిమితిని నిర్ణయిస్తుంది. రాజకీయ పార్టీలకు ఈ పరిమితి నుంచి మినహాయింపు ఉంది.

## తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి

తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంత మైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు.తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు.

## డిసిసి జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్యకు మువ్వా విజయ్ బాబు కి తేజావత్ బెల్లం నాయకి ఆర్థిక శుభాకాంక్షలు



**ములకలపల్లి మార్చ్ 18 :** డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కి తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. మువ్వా విజయ్ బాబులి ని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. శ్తేజావత్ బెల్లయ్య నాయక్ ని తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులయ్యారు.నియమితులైన ప్రతిఒకిరికిహృదయపూర్వక హార్ధికశుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీలో సేవలను, కష్టాన్ని గుర్తించి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నములకలపల్లికాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు పాలకుర్తి .రవి

# పదవ తరగతి పరీక్షలకు భద్రత ఏర్పాటు





**ములకలపల్లి మార్చి 18 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు మొదలైన సందర్భంగా రెండు సెంటర్లు కేటాయించగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒక సెంటర్ కేటాయించడం జరిగింది. రెండవ సెంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అందులో భాగంగా విద్యార్థులు సరైన సమయానికి సెంటర్కు చేరుకుని తమ తమ స్థానాలకి కేటాయించిన తరగతి గదులను తెలుసుకుని కొని,నిర్ణీత గడువులోగా వారి వారి గదులలోకి చేరుకున్నారు. విద్యా శాఖ వారు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినప్పటికీ,విద్యార్థులకు పరీక్ష రాసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు వారు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా దుగ్గొండి ఎస్ఐ పరమేశ్వర్ పాఠశాలని తనిఖీ చేసి పరీక్ష కేందానికి వంద మీటర్ల దూరంలో ఇతరులు ఎవరిని అనుమతించకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.పరీక్షా కేంద్రానికి దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులను సైతం తనిఖీ చేసి పరీక్ష ముగిసే వరకు తెరవకుండా ఆంక్షలు విధించారు.ఎవరైనా పరీక్షా సమయంలో జిరాక్స్ షాపు తెరిచినట్టైతే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.పరీక్షా కేంద్రం చుట్టూ అజ్ఞాత వ్యక్తులు అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్ఐ రాజమౌళి తెలిపారు.

## వధూవరుల ను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి అంజి



**ములకలపల్లి మార్చి 18**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద జరిగిన ములకలపల్లి వాసి నకిరికంటి కొండలరావు సోదరుడి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరుల ను ఆశీర్వదించినములకలపల్లి మాజీ జడ్పిటిసిబత్తుల అంజి బాబుజిల్లా కాంగ్రెస్ నాయకులు పేటేటి నరసింహారావు వేడుకల్లో ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గాడి తిరుపతి రెడ్డి శనగపాటి రవి మాజీ ఉప సర్పంచ్ శనగపాటి అంజి ఈర్ల సంజీవ్ కానిస్టేబుల్ అక్రమ్ యూత్ కాంగ్రెస్ నాయకులు దుగ్గి సంపత్ మిర్యాల అవినాష్ నాకిరికంటి నాగరాజు నల్లి రాము ల్యాబ్ చెన్నారావు పాత్రికేయులు సాక్షి శివ సునీల్ కుమార్ ములకలపల్లి యువకులు పాల్గొన్నారు.

## దిశ దిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ అంజి



**ములకలపల్లి మార్చి18 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో ఖమ్మంపాటి నాగరాజు (పండు) దిశ దిన కార్యక్రమంలో పాల్గొననీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పిటిసి బత్తుల అంజి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె తిరుపతి రెడ్డి శనగపాటి రవి గుంపుల రవితేజ గంటా శ్రీనివాస్ చిన్న కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దిశదినకర్మంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయులు



**ములకలపల్లి మార్చి 18 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రము లో అంబేద్కర్ నగర్ కాలనీ ఖమ్మంపాటి నాగరాజు (పండు) చనిపోవడం వలన దిశాదినకర్మలలో పాల్గొన్నిచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జరే తనయులుకుటుంబ సభ్యలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే తనయులు శ్రీకాంత్,చంద్ర కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కారం సుధీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,గుంపుల రవితేజ, మడకం రవి, మడకం నరసింహారావు, ప్రశాంత్, తెలంగాణ చరిత్ర రిపోర్టర్ విజయ్, వాడే నరసింహారావు, కుంజ శా మ్యా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### తంబర్ల నరసింహారావు



**జూలూరుపాడు మార్చి,18:** జూలూరుపాడు మండలంలోని 24 గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడి ఉన్న గ్రామపంచాయతీలలో నీటి కొరత లేకుండా చూడాలని కోరుతూ జూలూరుపాడు మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు తంబర్ల నరసింహారావు సోమవారం జూలూరుపాడు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, మే, నెలలలో ఎండలు తమ ప్రతాపాన్ని చూపిస్తాయని,నీటి కొరత ఉన్న గ్రామ పంచాయతీలలో తక్షణమే నీటి కొరత లేకుండా చూడాలని అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఊరు చివరన నీటి తొట్లు ఏర్పాటు చేసి మూగజీవాలకు, పక్షులకు దాహార్తి తీర్చాలని ఆయన కోరారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో సంబంధిత అధికారులకు ఫోన్ల ద్వారా మండలంలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యలు పరిష్కరించాలనిఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యకు ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు



**ములకలపల్లి మార్చ్ 18 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మడకం శ్రీనివాస్ ఏఐసీసీ నెంబర్ పోదెం వీరయ్యకు ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ మడమ తిప్పని మాట తప్పని కాంగ్రెస్ పార్టీ మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచి మచ్చలేని మెచ్చుగా ఇచ్చిన మాటకు మాట తప్పకుండా కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటి పార్టీని కాపాడుకుంటూ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ నాయకుడిగా ఏఐసీసీ నెంబర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్యకు ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అందుకు ధన్యవాదాలు తెలుపుతూప్రజా సంక్షేమ కోసం ప్రజల కోసం తన 40 సంవత్సరాల రాజకీయ భవిష్యత్తు పునాది వేస్తూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇవ్వడం అనేది.గొప్ప వరంగా భావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ నాయకులను గుర్తించి పదవి ఇవ్వడం అనేది హర్షం వ్యక్తం చేశారు. అధికారంలో లేకపోయినా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన లొంగకుండా కాంగ్రెస్ పార్టీని వెన్న ముక్కలాగా కాపాడు కుంటూ ప్రజలను ముందుకు నడిపిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారులు తేవడమే నా లక్ష్యమని ఎన్ని నిర్బంధాలు అయినా లొంగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలపై సేవశాస్తు ముందుకు నడుస్తానని చెప్పడం జరిగింది.

# గ్రామ పంచాయతీ గుమస్తా పై చర్యలు శూన్యం

### ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రక్షణ కరువు
### గుమస్తా పై ప్రిన్సిపాల్ కనికరం ఎందుకో....?

**బూర్గంపహాడ్: మార్చి, 18** బూర్గంపహడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలకి చెందిన ఓ విద్యార్థిని దాడి చేసిన గ్రామ పంచాయతీ గుమస్తా పంచాయితీ రోజు, రోజుకి రాజీ దిశగా పోతోంది. ప్రిన్సిపాల్ గారు న్యాయం చేయండి నాపై ధాడి జరిగింది అని చెప్పడానికి వచ్చిన విద్యార్థిని ఏకంగా కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లోకి వచ్చి మరో మారు దాడి చేయడం ఇట్టి విషయం రోజులకు రోజులు రాజీలు జరపడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరి ఈ గుండాగిరి గుమస్తా పై ప్రిన్సిపాల్ కనికరం
ఉందా...? ఎందుకు....? ఏమిటి....?
ఎందుకు ఫిర్యాదు చేసి మధ్యలో రాజీ పడి ఆగిపోయారు....? విద్యార్థుల ప్రాణాలకు బరోసా ఏక్కడ ఉంధి అంటు కొన్ని మిలియన్ల ప్రశ్నలు ప్రజల్లో,పలువురు రాజకీయ నాయకుల్లో వస్తున్నాయి. విద్యార్థి పై ప్రిన్సిపాల్ ఛాంబర్ లో దాడి చేసే క్రమంలో మహిళా లెక్చలర్లు ఆపుతున్నా లెక్క చేయకుండా వారి పై దుర్భాషలాడి, చెయ్యి చేసుకున్నట్టు సమాచారం. ఈ కళాశాలలో మరి మహిళా లెక్చలర్లకే రక్షణ కరువు అయింది అని చెప్పుకోవచ్చు. పబ్లిక్ పరీక్షల తర్వాత చట్టపరంగా వెళ్లి చర్యలు తీసుకుంటాం అని వివరణలు ఇచ్చిన కళాశాల ఇప్పుడు పరీక్షలు అయిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారు....? రోజులు గడుస్తున్న గుమస్తా పై ఎందు కు చర్యలు తీసుకోలేదు అంటు పలువురి విద్యార్థి సంఘాల నాయకులు,విద్యార్థి సంఘం నాయ కులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా గుమస్తా పై చర్యలు తీసుకోవాలని అని కోరుతున్నారు.

# సమయానికి పరీక్ష కేంద్రానికి చేర్చిన చుంచుపల్లి ఎస్ఐ ప్రవీణ్



**భద్రాద్రి కొత్తగూడె, చుంచుపల్లి: మార్చి, 18**

ఉదయం పదో తరగతి పరీక్ష రాసేందుకు బాబు క్యాంపు చుంచుపల్లి పరీక్షా కేంద్రానికి వచ్చిన చంద్రు గొండ మండలం విద్యార్థి దూరపల్లి శివలింగ రాజు తాను చేరుకున్న పరీక్షా కేంద్రం సరైనది కాక ఆందోళన చెందు తుండ డంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ఆ విద్యార్థి హాల్ టికెట్ ను పరిశీలించి పరీక్ష సమయానికి 5 నిమిషాలు మాత్రమే ఉండి సమయం మించిపోతుండడంతో ఎస్సై స్వయంగా తన పోలీస్ వాహనంలోనే తీసుకువెళ్లి విద్యార్థి రాయవల్సిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత కొత్తగూడెం (బుడిదగడ్డ) పరీక్షా కేంద్రానికి చేర్చారు. దీంతో ఆ విద్యార్థి ఊపిరిపించుకున్నట్లు అయ్యింది. విద్యార్థి చివరి నిమిషంలో బావోగ్వేదముతో ఉండటంతో ధైర్యం చెప్పి మరి పరీక్ష కేంద్రంలో కి పంపడం జరిగింది ఎస్సై సకాలంలో స్పందించి తాను చేసిన సర్వీస్ కి తల్లిదండ్రులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మారుమూల గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిన ఓ బాటసారి.....

**తన పిల్లల చదువుతోపాటు ఊరిలో పతి పిల్లవాడికి చదువు నేర్పించిన ఓ ఉన్నతమైన వ్యక్తి....**
**మేజర్ పంచాయతీ అయినటువంటి మొరంపల్లి బంజర్ గ్రామానికి ఐదు సార్లు సర్పంచ్ గా చేసిన మహానీయుడు.....**
**అతను ఎవరో కాదు తేజావత్ సూర్యం నాయక్....**




**బూర్గంపహాడ్: మార్చ్, 18** తెలంగాణ చరిత్ర. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని అంజనాపురం పేరు వినగానే అధికారులకు రాజకీయ నాయకులకి మొదటిగా గుర్తొచ్చే పేరు తేజావత్ సూర్యం నాయక్. మారుమూల తండా నుంచి ఓ ఉన్నతమైన వ్యక్తి ఎదగడం కనీస రహదారులు లేని కాలంలో,వీధి దీపాలు లేని రోజులలో,వైద్యం సరిగా అంది అందని పరిస్థితిలో,ఒక పూట తిని తినని పరిస్థితుల్లో,ఊరి ప్రజల్ని ఒక తాటిపై నడిపించి చదువు వల్ల అవగాహన కలిగించి వారి పిల్లలతో పాటు గ్రామ ప్రజల పిల్లల్ని చైతన్యవంతుల్ని చేసి తన పిల్లలతో పాటు ఊరికి పిల్లలకు కూడా ఉద్యోగాలు ఇప్పించి ప్రభుత్వ కొలువలు అన్ని రంగాలలో అంజనాపురం విద్యార్థులు ఉండే విధంగా ధైర్యాన్ని చైతన్యవంతుల్ని నింపిన ఓ మహోన్నత వ్యక్తి తేజావత్ సూర్యం నాయక్ గారు. రాజకీయ ప్రస్తావన మేజర్ పంచాయతీ అయినటువంటి మొరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీకి ఐదు సార్లు సర్పంచ్ గా చేసి తనకంటూ ఒక పేరు ప్రఖ్యాతను గాంచిన వ్యక్తి.2009 అసెంబ్లీ ఎలక్షన్లో అంజనాపురం
ఊరి నుంచి ముగ్గురు వ్యక్తులకి శాసనసభ టికెట్ రావడం ఈ ఊరికి రాజకీయపరంగా కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అంజనాపురం పేరు చర్చనీయా అంశంగా మారింది.ఊరిలో విద్యావంతులు అందరూ గాలిపటాలైతే తాను మాత్రం తాడు లా ఉండి అంజనాపురం గ్రామం పేరు రాష్ట్రవ్యాప్తంగా వినికిడి కలిగేలా చేసిన ఓ మహోన్నత వ్యక్తి.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**జూలూరుపాడు మార్చి,18:** జూలూరుపాడు మండల కేంద్రంలో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా 326 మంది విద్యార్థులు గాను రెండు పరీక్ష కేంద్రాలనుఏర్పాటు చేశారు.విద్యార్థులు పరీక్షా సమయానికంటే అర్ధగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డ్ పై అంటించగా విద్యార్థులు గుంపులుగా గుమిగూడి వారి నెంబర్లను వెతుకులాడుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల ప్రధాన గేటు నుండి విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులతో సందడి కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

# ఎన్నికల నిబంధనుల అమల్లోకి వచ్చాయి

### జగన్ బొమ్మలు తొలగించండి – ఇసికి అచ్చన్నాయుడు లేఖ

**అమరావతి,మార్చి18:** 23 వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్లలో ముఖ్యమంత్రి జగన్, మంత్రుల బొమ్మలు తొలగించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16, మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందిన వారి ఫోటోలు ఉండరాదన్నారు. కానీ, ప్రభుత్వ వెబ్ పేజీల్లో నేటికీ ముఖ్యమంత్రి, మంత్రుల బొమ్మలు దర్శన మిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో సీఎం, మంత్రులు, రాజకీయ నాయకుల చిత్రాలు తొలగిం చాలంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సెక్రటీరీలకు, శాఖాధిపతులకు ఆదేశాలు

## ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీకి షాక్.. పార్టీకి రాజీనామా చేసిన మహిళా ఎంపీ, ఆమె భర్త




**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకురాలు, సిట్టింగ్ ఎంపీ సంగీతా ఆజాద్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆమె యూపీలోని లాల్‌గంజ్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమెతోపాటు ఆమె భర్త ఆజాద్ అరి మర్దన్ కూడా పార్టీకి రాజీనామా సమర్పించారు. బీఎస్పీకి రాజీనామా అనంతరం ఎంపీ సంగీతా ఆజాద్ దంపతులు ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారితోపాటు సుప్రీంకోర్టు మహిళా న్యాయవాది సీమా సమ్రిధి అలియాస్ కుశ్వాహ కూడా బీజేపీలో చేరారు. ఈ ముగ్గురు నేతలు బీజేపీలో చేరిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నా : తమిళిసై సౌందర్ రాజన్



**హైదరాబాద్ :** తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేసిన సం గతి తెలిసిందే. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి చెన్నైకి వెళ్తున్న సమయంలో తన రాజీనా మాపై తమిళిసై స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. తాను ఎప్పటికీ తెలంగాణ సోదరినే. తనపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అని తమిళిపై పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ గెలవలేదు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. చల్లబడిన వాతావరణం



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. వర్షం నేపథ్యంలో హైదరాబాద్‌లో వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది. ఇటీవల ఎండలు దంచికొ డుతున్నాయి. మార్చికి ముందే ఎండలో తీవ్ర రూపం దాల్చడంతో జనం వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. తాజాగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సాధారణంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని.. పలుచోట్ల తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. గరిష్ఠంగా 34 డిగ్రీలు, కనిష్ఠంగా 22 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పింది. దక్షిణ దిశ నుంచి ఉపరితల గాలులు వీచే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం వివరించింది.

## మోదీ ప్రభుత్వంలో ఉన్నది అసుర శక్తి : దిగ్విజయ సింగ్




**న్యూఢిల్లీ:** బీజేపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి 'మనం ఒక శక్తితో పోరాడుతున్నాం.. ఆ శక్తిని అంతం చేద్దాం' అంటూ రాహుల్‌గాంధీ చేసిన వ్యా ఖ్యలు అధికార పార్టీకి విమర్శనాస్త్రాలుగా మా రాయి. తాము ప్రతి మహిళను శక్తి స్వరూ పంగా చూస్తామని, కాంగ్రెస్ పార్టీ మాత్రం శక్తిని అంతం చేస్తామంటోందని, తాము ఆ శక్తిని కాపాడుకుని తీరుతామని ప్రధాని మోదీ రాహుల్‌కు కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ 'శక్తి' వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు దిగ్విజయ సింగ్‌ను ప్రశ్నించగా.. శక్తులు రెండు రకాలు ఉంటాయని, అందులో ఒకటి అసుర శక్తి అయితే, మరొకటి దైవ శక్తి అని చెప్పారు. అసుర శక్తి అంటే అవినీతి, హింస అని వ్యాఖ్యానించారు. అసుర శక్తి ఎప్పుడూ ప్రజలను వేధింపులకు గురిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వంలో అసుర శక్తి ఉన్నదని వ్యాఖ్యానించారు. దైవశక్తి ఎప్పుడూ న్యాయాన్ని కోరుకుంటుందని దిగ్విజయ అన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడుతుందని చెప్పారు. రాహుల్ గాంధీ అంతం చేస్తామని చెప్పిన శక్తి 'అసుర శక్తి' అని వెల్లడించారు. ఆయన దైవశక్తి ద్వారా న్యాయాన్ని గెలిపించాలని భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## బొలేరో వాహనంలో తరలిస్తున్న రూ.5 లక్షలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కుమ్రంభీం ఆసిఫాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మద్యం, నగదు సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాగా, సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండంలోని హుడికిలి చెక్ పోస్ట్ వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 5 లక్షల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి డబ్బా గ్రామం నుంచి చంద్రాపూర్‌కు బొలేరో వాహనంలో నగదు నగదు పట్టుబడింది.

# ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పోలీస్‌ను టార్గెట్ చేసిన చైన్ స్నాచర్లు.. తర్వాత ఏం జరిగిందంటే?

**న్యూఢిల్లీ:** ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరున్న పోలీస్‌ను చైన్ స్నాచర్లు టార్గెట్ చేశారు. గన్ చూపించి ఆయన మెడలోని గోల్డ్ చైన్ తీసి ఇవ్వాలని బెదిరించారు. అలాగే గొలుసు లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే ఆ పోలీస్ అధికారి ఎదురుదాడి చేసి ఆ ఇద్దరు దొంగలను పట్టుకున్నాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌కు చెందిన వినోద్ బడోలా ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరుపొందారు. పలు ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న ఆయన కేంద్ర హోంమంత్రి నుంచి ప్రత్యేక మెడల్ కూడా అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో కూడా ఆయనకు నైపుణ్యం ఉంది. కాగా, శనివారం సాయత్రం వినోద్ బడోలా చాణక్యపురిలోని నెహ్రూ పార్క్‌లో ఈవినింగ్ వాక్ చేస్తున్నారు. అయితే ఆయన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ పోలీస్ అని తెలియని ఇద్దరు దుండగులు గన్‌తో బెదిరించారు. ఆయన మెడలోని బంగారు గొలుసు ఇవ్వాలని హెచ్చరించారు. అలాగే ఒక వ్యక్తి వినోద్ ముక్కుపై పంచ్ ఇచ్చాడు. దీంతో కిందపడిన ఆయనకు రక్తం కారింది. దొంగలు ఆ వెంటనే వినోద్ మెడలోని గొలుసు లాక్కున్నారు. అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. మరోవైపు తేరుకున్న పోలీస్ అధికారి వినోద్ వెంటనే ఎదురుదాడికి దిగాడు. గన్ ఉన్న దొంగను నిరాయుధుడ్ని చేసి పట్టుకున్నాడు. మరో దొంగ పారిపోగా స్థానిక పోలీసుల సహాయంతో వెతికి చివరకు అతడ్ని కూడా పట్టుకున్నాడు. ఆ ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని గౌరవ్, పవన్ దేవ్‌గా



గుర్తించారు. ఇద్దరిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని పోలీస్ అధికారి వెల్లడించారు.

# మారుతి ఫ్రాంక్స్ బేస్డ్ టయోటా టైసోర్.. ఏప్రిల్ 3న లాంచింగ్.. ఇవీ డిటైల్స్..!

**హైదరాబాద్ :** టయోటా-మారుతి గ్లోబల్ భాగస్వామ్యం నుంచి మరో కారు భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నారు. మారుతి సుజుకి ఫ్రాంక్స్ బేస్డ్ టయోటా అర్బన్ క్రూయిజర్ టైసోర్ మోడల్ కారును వచ్చేనెల మూడో తేదీన టయోటా కిర్లోస్కర్ మోటార్ ఆవిష్కరిస్తుంది. ప్రస్తుతం మారుతి విక్రయిస్తున్న బాలెనో -టయోటా గ్లాన్జా, మారుతి ఎర్టిగా- రూమియాన్, మారుతి సుజుకి ఫ్రీ ఫేస్ లిఫ్ట్ విటారా బ్రెజా వర్సెస్ టయోటా అర్బన్ క్రూయిజర్, మారుతితో టయోటా ఇన్నోవా హైక్రాస్, మారుతి సుజుకి జిమ్నీని ఇన్ విక్టోగా మార్చినట్లు తెలుస్తున్నది. రెండు కంపెనీలు కలిసి మిడ్ సైజ్ ఎస్‌యూవీ కార్లు డెవలప్ చేస్తుంటాయి. మారుతి సుజుకి గ్రాండ్ విటారాను డెవలప్ చేస్తే, అర్బన్ క్రూయిజర్ ను టయోటా డిజైన్ చేశాయి. టయోటా టైసోర్ కారు ఎక్స్‌టీరియర్‌గా న్యూ గ్రిల్లె, రీ డిజైన్డ్ హెడ్ ల్యాంప్, టెయిల్ ల్యాంప్ యూనిట్స్, ట్వీక్డ్ బంపర్లు, ఇంటీరియర్‌గా ఫ్రెష్ అప్ హోల్‌స్టరీ ఉంటాయి. మారుతి సుజుకి ఫ్రాంక్స్ 40 వేల కి.మీ లేదా రెండేండ్ల వారంటీ, టయోటా లక్ష కి.మీ లేదా మూడేండ్ల వారంటీ కలిగి ఉంటాయి. మారుతి సుజుకి ఫ్రాంక్స్ 1.2 -లీటర్ల డ్యుయల్ జెట్ డ్యుయల్ వీవీటీ పెట్రోల్ (89.73 పీఎస్ విద్యుత్, 113 ఎన్ఎం టార్క్), 1.0 లీటర్ టర్బో బూస్టర్ జెట్ పెట్రోల్ (100.06 పీఎస్ విద్యుత్, 147.6 ఎన్ఎం టార్క్) ఇంజిన్ కలిగి ఉంటాయి. 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీ లేదా 5-స్పీడ్ ఎఎంటీ, 1.0-లీటర్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీ, 6-స్పీడ్ ఏటీ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఆప్షన్ మారుతి ఫ్రాంక్స్ 1.2 లీటర్ల డ్యుయల్ జెట్ డ్యుయల్ వీవీటీ పెట్రోల్ ఇంజిన్ (77.5




విద్యుత్, 98.5 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వస్తుంది. ట్రిమ్స్, పవర్ ట్రైన్ల ఆధారంగా టయోటా అర్బన్ క్రూయిజర్ టైసోర్ ధరలు ఉంటాయి.

# కాంగ్రెస్, మిత్రపక్షాలతో లోక్‌సభ సీట్లు ఖరారు చేసిన డీఎంకే.. ఎవరికి ఎన్నంటే?


**చెన్నై:** తమిళనాడులోని అధికార డీఎంకే, మిత్రపక్షాలైన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలతో లోక్‌సభ సీట్లు ఖరారు చేసింది. మొత్తం 40 లోక్‌సభ స్థానాలకుగాను 21 స్థానాల్లో డీఎంకే పోటీ చేయనున్నది. తమిళనాడులో తొమ్మిది లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలో ఒక సెగ్మెంట్‌ను కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. వీసీకే, సీపీఎం, సీపీఐకు రెండేసీ సీట్లు చొప్పున ఇచ్చింది. వైకో నేతృత్వంలోని మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే)కు తిరుచిరాపల్లి నియోజకవర్గాన్ని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు రామనాథపురం స్థానాన్ని డీఎంకే కేటాయించింది. కాగా, చెన్నై నార్త్, చెన్నై సౌత్, చెన్నై సెంట్రల్, శ్రీపెరంబుదూర్, అరక్కోణం, కాంచీపురం తిరువణ్ణామలై, వెల్లూరు, ధర్మపురి, కళ్లకురిచి, సేలం, పొల్లాచ్చి, నీలగిరి కోయ ంబత్తూరు, తేని, అరణి, పెరంబలూరు, ఈరోడ్, తంజావూరు, తెన్కాసి (%ాజ%), తూత్తుకుడి లోక్‌సభ స్థానాల్లో డీఎంకే పోటీ చేయనున్నది. మరోవైపు తిరువళ్లూరు కృష్ణగిరి, కరూర్, కడలూరు, మయిలాడుతురై, శివగంగ, విరుదునగర్, కన్యాకుమారి, తిరునెల్వేలి, పుదుచ్చేరి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నది. విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) పార్టీకి చిదంబరం విల్లుపురం స్థానాలు, సీపీఎంకు మధురై, దిండిగల్ సీట్లు, సీపీఐకు తిరుపూర్, నాగపట్నం స్థానాలు కేటాయించారు. ఇక తిరుచిరాపల్లి సీటు నుంచి ఎండీఎంకే, నమక్కల్ స్థానాన్ని ఉదయించే సూర్యుని చిహ్నంపై కొంగునాడు మక్కల్ దేశీయ కచ్ (కేఎండీకే), రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పోటీ చేయనున్నాయి. నటుడు కమల్ హాసన్‌కు చెందిన మక్కల్ నీది



మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ డీఎంకే నేతృత్వంలోని కూటమికి మద్దతు ప్రకటించింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆ పార్టీ స్పష్టం చేసింది.

# నావల్నీని విడుదల చేయాలనుకున్నాం.. అంతలోనే ఇలా జరిగిపోయింది : పుతిన్

**రష్యా:** రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మృతిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలిసారి స్పందించారు. ఖైదీల మార్పిడి కింద నావల్నీని రష్యా జైలు నుంచి విడుదల చేయాలనుకున్నట్లు తెలిపారు. అయితే, అంతలోనే ఆయన మరణించారని అన్నారు. తాజాగా జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పుతిన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఖైదీల మార్పిడి కింద నావల్నీని అప్పగించి పాశ్చాత్య దేశాల జైళ్లలో ఉన్న కొంతమంది వ్యక్తులను రష్యాకు తీసుకొద్దామనే ఆలోచనను సహచరులు తన ముందు ఉంచినట్లు చెప్పారు. ఇందుకు తాను అంగీకారం కూడా తెలిపినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన చర్చలు తుదిదశలో ఉండగా.. అంతలోనే ఇలా జరిగిపోయిందన్నారు. జరిగిందేదో జరిగిపోయింది.. ఇది జీవితం అని పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ సైబీరియన్ పీనల్ కాలనీ జైలు కొన్ని రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. నావల్నీ మృతికి గల కారణాలు మాత్రం ఇప్పటి వరకూ ఎవరికీ తెలియవు. అయితే, ఆయన్ని రష్యా అధ్యక్షుడు పుతినే హత్య చేయించాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏకపక్ష విజయం.. మరోసారి రష్యా అధ్యక్షుడిగా పుతిన్‌కాగా, రష్యా అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ మరోసారి ఘన విజయం సాధించారు. మూడు రోజులుగా జరుగుతున్న రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఆదివారం ముగిసింది. ప్రాథమిక



ఫలితాల ప్రకారం పుతిన్‌కు రికార్డు స్థాయిలో 87.8 శాతం ఓట్లు లభించినట్లు తెలుస్తున్నది. 24 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపును చేపట్టిన మీదట ఈ విషయం తేలింది. దీంతో ఆయన ఐదోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టనున్నారు. 1999 నుంచి దేశ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పుతిన్.. తాజా విజయంతో మరో ఆరేండ్లపాటు అదే పదవిలో ఉండనున్నారు. దీంతో రష్యాలో ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో పుతిన్‌తో కలిపి నలుగురు అధ్యక్ష పదవికి పోటీపడ్డారు.

# చేవెళ్ల ఎంపీ సీటు రూ. 100 కోట్లకు బేరం..!

## రంజిత్ రెడ్డిపై మండిపడ్డ పటోళ్ల కార్తీక్ రెడ్డి

**హైదరాబాద్ :** చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుకుంటున్నట్లు తెలిసిందని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాజకీయాల్లో అవకాశాలు, అవసరాల కోసం పార్టీలు మారుతుంటారు. ఇవాళ దేశ రాజకీయాల్లో ఉన్న 90 శాతం మంది నాయకులు పార్టీలు మారుతున్న వారే. ఇది సర్వ సాధారణం. మోసం, దగా, నయవంచన, వెన్నుపోటు పొడిచే వారి గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారు. ఇదంతా ఆయన గురించే. ఐదేండ్ల కిందట మా ప్రాంతానికే కాదు.. రాష్ట్రానికి ఆయన ఎవరో తెలియని వ్యక్తి. ఆయన కరీంనగర్ వ్యక్తి అయినప్పటికీ.. పార్టీకి అండగా ఉన్నాడని చెప్పి, కేసీఆర్ చేవెళ్లలో అవకాశం ఇచ్చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు




రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపించాం. మా ప్రాంతం వ్యక్తి కాకపోయినా కూడా మా ప్రాంతం ఆయనను గౌరవించింది. నాయకత్వం కూడా గౌరవించింది అని కార్తీక్ రెడ్డి తెలిపారు.రంజిత్ రెడ్డిని ఒక నాయకుడిగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. రంజిత్ రెడ్డి తన కేరీర్ గ్రోత్‌లో కేసీఆర్ పాత్ర ఉందని పలుమార్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక పౌల్ట్రీ అసోసియేషన్ ఉండాలని, దానికి రూపకల్పన చేసింది కూడా కేసీఆరే. ఆ అసోసియేషన్‌కు రంజిత్ రెడ్డిని ప్రెసిడెంట్‌ను చేసింది కూడా కేసీఆరే. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి పార్టీని వీడడం ఎంత వరకు సమంజసం. అవకాశాలు, స్వార్థాల కోసం ఈ నయవంచన అవసరమా..? అని పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు.చేవెళ్ల పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్మేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. జెండాలు మోసి పార్టీని నిలబెట్టిన వారికి ఫలితం లేకుండా పోతుందని స్థానిక నాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు మూటలతో పార్టీ టికెట్లు, కార్యకర్తలను మీ వెంట తిప్పుకోవచ్చు. డబ్బు మూటలతో ప్రజలను కొనలేరు, ఓట్లను కొనలేరు. చేవెళ్ల ప్రాంత ప్రజలు మిమ్మల్ని తప్పకుండా ఓడగొడుతారని రంజిత్ రెడ్డిపై పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# సోనియాకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం లేదా..?

**మధ్యప్రదేశ్ :**బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర.. కాంగ్రెస్ తోడో, కాంగ్రెస్ చోడో యాత్రగా మారిందని ఎద్దేవా చేశారు. గత అనుభవాలు చూస్తే రాహుల్ గాంధీ యాత్రలు చేసిన ప్రతిచోట కాంగ్రెస్ ఓడిపోతున్నదని హేళనగా మాట్లాడారు.రాహుల్ గాంధీ నిన్న ముంబైలో మరో విఫల యాత్రను ముగించారని శివరాజ్‌సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ రెండు యాత్రలు చేశారని, ఆ రెండూ కాంగ్రెస్ తోడో, కాంగ్రెస్ చోడో యాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్‌కు అన్యాయం చేస్తున్నారని, రాహుల్ యాత్ర చేసినప్పుడల్లా కాంగ్రెస్ ఓటమిని ఎదుర్కొంటోందని సీనియర్ నేతలు ఆ పార్టీని వీడారని శివరాజ్ సింగ్ చౌహాన్ గుర్తుచేశారు.

దేశ ప్రజల తరపున తాను నాలుగు ప్రశ్నలు అడుగుతున్నా సమాధానం చెప్పు అని రాహుల్ గాంధీని శివరాజ్ ప్రశ్నించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చిన ఆహ్వానాన్ని ఎందుకు తిరస్కరించారో రాహుల్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే చెప్పగలరా..? అని అడిగారు. పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.

ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం భారత సంస్కృతిలో లేదని, అది కాంగ్రెస్, ఇండియా కూటమి సంస్కృతిలో భాగమా అని శివరాజ్ ప్రశ్నించారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ ఎందుకు పోటీ చేయడం లేదని.. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం ఆమెకు లేదా అని అడిగారు. ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# ఇండియన్ యూట్యూబర్‌తో ఇరాన్ యువతి నిశ్చితార్థం

**లక్నో :** సామాజిక మాధ్యమాల విస్తృతితో దేశాల మధ్య సరిహద్దులు చెరిగి భిన్న మతాలు, ప్రాంతాలకు చెందిన వారు ప్రేమలో వివాహ బంధంతో ఒక్కటవుతున్నారు. ఈ తరహాలో ఇరాన్‌కు చెందిన ఓ యువతి యూపీలోని మొరదాబాద్‌కు చెందిన యూట్యూబర్‌కు దగ్గరయ్యారు. ఇద్దరి పరిచయం ప్రేమగా మారడంతో ఆమె దేశాలను దాటి అతడిని కలుసుకునేందుకు యూపీకి వచ్చింది. యూట్యూబర్ దివాకర్‌ను కలిసేందుకు 20 రోజుల టూరిస్ట్ వీసాపై ఇరాన్‌లోని హమెదాన్‌కు చెందిన ఫైజా (24) భారత్‌కు వచ్చింది.

న్యాయపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం వీరిద్దరూ పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఫైజా తండ్రి మసూద్ కూడా భారత్‌కు రాగా వీరంతా తాజ్ మహల్,

యూపీలోని అయోధ్యను కూడా త్వరలో సందర్శించనున్నారు. తనకు ఫైజా మూడేండ్ల కిందట ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైందని దివాకర్ చెప్పుకొచ్చారు. తాను ట్రావెల్ వ్లోగ్స్ చేస్తుండటంతో తొలుత తాము ఆయా దేశాల గురించి మాట్లాడుతకున్నామని, ఆపై తమ మధ్య ప్రేమ చిగురించిందని చెప్పారు.తాను ఫైజాను కలుసుకునేందుకు 2023 జులైలో హమెదాన్ సందర్శించానని దివాకర్ తెలిపారు. ఆ సమయంలో ఇరాన్‌లో తాము వివాహానికి సంబంధించిన చట్టపరమైన లాంఛనాలు పూర్తిచేశామని, ఈసారి భారత్‌లో ఆ లాంఛనాల కోసం ఆమె ఇక్కడకు వచ్చిందని వివరించారు. ఈ ప్రక్రియ పూర్తవగానే తాము పెండ్లి చేసుకుంటామని దివాకర్ తెలిపారు. తమకు మతాల అంతరాలేమీ లేవని, ఫైజా కూడా తన మతాన్ని ఆచరించవచ్చని చెప్పారు. తొలుత తమ తల్లితండ్రులు అభ్యంతరం తెలిపినా ఇప్పుడు వారు తమ రిలేషన్‌షిప్‌ను అంగీకరించారని అన్నారు. ఫైజా నుంచి తాను పెర్షియన్ కొంత నేర్చుకున్నానని, తాను ఫైజాకు హిందీ నేర్పానని తెలిపారు.



# నష్టాలతో మొదలైన మార్కెట్లు.. కొనుగోళ్ల మద్దతుతో చివరకు..!

**న్యూఢిల్లీ:**దేశీయ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. క్రిత్రం సెషన్‌తో పోలిస్తే సూచీలు స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య సూచీలు నష్టాలతో మొదలయ్యాయి. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నాయి. ఉదయం 72,587.30



పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్.. ప్రారంభంలో 72,314.16 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇంట్రాడేలో 72,985.89 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 104.99 పాయింట్ల లాభంతో 72,748.42 వద్ద ముగిశాయి. నిఫ్టీ 27.80 పాయింట్లు పెరిగి.. 22,055.70 పాయింట్ల వద్ద స్థిరపడింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,953 షేర్లు పురోగమించగా.. 1,827 షేర్లు పతనమయ్యాయి. మరో 110 షేర్లు మాత్రం మార లేదు. నిఫ్టీలో టాటా స్టీల్, ఎం అండ్ ఎం, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, అపోలో హాస్పిటల్స్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, యూపీఎల్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, క్షీణించాయి.

## కాషాయ పార్టీలో చేరిన కమల్ నాథ్ సన్నిహితుడు



**భోపాల్ :** లోక్‌సభ ఎన్నికలకు ముందు మధ్య ప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్‌కు అత్యంత సన్నిహిత నేత బీజేపీలో చేరారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ కూడా బీజేపీలో చేరారు. కాంగ్రెస్ మాజీ ప్రతినిధి సయ్యద్ జాఫర్ సోమవారం భోపాల్‌లో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, పార్టీ రాష్ట్ర శాఖ చీఫ్ వీడీ శర్మ సమక్షంలో కాషాయ పార్టీలో చేరారు.చింద్వారాకు చెందిన జాఫర్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత కమల్ నాథ్‌కు సన్నిహితుడు కావడం గమనార్హం. జాఫర్ ప్రస్తుతం మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అయితే జాఫర్ ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఎలాంటి పదవిలో లేరని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా విభాగం చైర్మన్ కేకే మిశ్రా స్పష్టం చేశారు.కాగా కమల్ నాథ్ కాషాయ పార్టీలో చేరతారని ఇటీవల వార్తలు రాగా, అయితే ఈ వార్తలు మీడియా సృష్టేనని మాజీ సీఎం తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ విధానాల పట్ల ఆకర్షితులై జాఫర్‌తో పాటు మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మనీషా దూబే, ఇతర పార్టీ నేతలు, బీఎస్పీ రాష్ట్ర ఇన్‌చార్జ్ రమ్సక్ వర్మ బీజేపీలో చేరారని ఆ పార్టీ ప్రతినిధి వెల్లడించారు.

## షాపు ఓనర్‌పై అటాక్ కేసులో ముగ్గురి అరెస్టు



**బెంగుళూరు:** కర్నాటక రాజధాని బెంగుళూరు ఓ షాపు ఓనర్‌పై అటాక్ చేసిన కేసులో ముగ్గుర్ని అరెస్టు చేశారు. అజా సమయంలో లౌడ్ మ్యూజిక్ ఎందుకు పెట్టావంటూ కొందరు యువకులు ఓ మొబైల్ షాపు ఓనర్‌తో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో ఓ వ్యక్తి షాపు ఓనర్ గల్లా పట్టుకున్నాడు. దీంతో ఆ షాపు ఓనర్ అతనిపై అటాక్ చేశాడు. ఆ తర్వాత గుంపుగా ఉన్న వ్యక్తులు .. షాపు ఓనర్‌పై పంచ్‌లు విసిరారు. ఇదంతా ఆ షాపులో ఉన్న సీసీ కెమెరాకు చిక్కింది. హలసూర్ గేట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న సిద్దన్నగల్లి వద్ద ఈ ఘటన జరిగింది. షాపు ఓనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హలసూరు పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరుగురు అటాక్ చేయగా దాంట్లో ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాధిత షాపు ఓనర్ ఘటన జరిగిన సమయంలో హనుమాన్ చాలీసా వింటున్నట్లు తెలిసింది.

## హోమ్ ఓటింగ్‌కు ఏప్రిల్ 22 లోపు దరఖాస్తు చేసుకోవాలి : సీఈవో

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి(సీఈవో) వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటు ఫ్రం హోం కోసం ఏప్రిల్ 22 లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఫారం –డీ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు




**హైదరాబాద్ :** ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆర్వో వద్ద పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ ఉంటుందని తెలిపారు.గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ 2.09 లక్షల మంది పోస్టల్, హోం ఓటిం గ్‌ను వినియోగించుకున్నారని గుర్తు చేశారు. చంచ ల్‌గూ డలో ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ జరుగు తుందని తెలిపారు. రాష్ట్రంలో 85 ఏండ్లు దాటిన వృద్ధులు 1.85 లక్షల మంది, దివ్యాంగ ఓటర్లు 5.26 లక్షల మంది ఉన్నా రని పేర్కొన్నారు. మొత్తం 90,365 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మూడు, నాలుగు రోజుల్లో హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామని సీఈవో పేర్కొన్నారు.

## మనవడికి రూ.240కోట్ల విలువైన షేర్లు గిఫ్ట్ ఇచ్చిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి..



**హైదరాబాద్ :** ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి నాలుగు నెలల తన మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తికి రూ.240 కోట్ల వి లువైన షేర్లను బహుమతిగా ఇచ్చారు. దాంతో రోహన్ మూ ర్తి యంగ్ మిలియనీర్‌గా నిలిచారు. రోహన్ మూర్తికి 15ల క్షల ఇన్ఫోసిస్ షేర్లు నారాయణ మూర్తి గిఫ్ట్‌గా ఇ చ్చారు. కంపెనీలో మొత్తం విలువలో షేర్లు 0.04శాతం.

# స్కూల్ టీచర్‌ను కాల్చి చంపిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్




**లక్నో:** పరీక్షల విధుల్లో ఉన్న స్కూల్ టీచర్‌ను సెక్యూరిటీ విధుల్లో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్పులు జరిపి చంపాడు. మద్యం సేవించి ఉన్న ఆ పోలీస్, పొగాకు ఇవ్వనందుకు టీచర్‌ను హత్య చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని ముజాఫర్‌నగర్‌లో ఈ సం ఘటన జరిగింది. వారణాసికి చెందిన విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి పోలీస్ భద్రత మధ్య బోర్డ్ హైస్కూల్ పరీక్షల జవాబు పత్రాలను పలు కాలేజీలకు వాహనంలో తరలించారు. ఆదివారం రాత్రి చివరగా ముజాఫర్‌నగర్‌లోని కాలేజీకి వాటిని తీసుకువచ్చారు.కాగా, వాహనంలో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చందర్ ప్రకాష్ మద్యం సేవించాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ధర్మేంద్ర కుమార్‌ను పొగాకు అడిగాడు. ఆ టీచర్ ఇవ్వకపోవడంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో తన వద్ద ఉన్న సర్వీస్ గన్‌తో ధర్మేంద్ర కుమార్‌పై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మరోవైపు ఉపాధ్యాయుడు ధర్మేంద్ర కుమార్‌పై కాల్పులు జరిపి హత్య చేసిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ చందర్ ప్రకాష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏం జరిగిందన్న దానిపై ఆ వాహనంలో ఉన్న మిగతా వారిని ప్రశ్నించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు బాలిస్టిక్ మిస్సైళ్లను పరీక్షించిన ఉత్తర కొరియా



**ప్యోంగ్యాంగ్:** నార్త్ కొరియా ఇవాళ పలు షార్ట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ పరీక్షించింది. తూర్పు సముద్రంలోకి వాటిని విడుదల చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్.. దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న సమయంలో.. ఉత్తర కొరియా ఈ క్షిపణులను పరీక్షించినట్లు తెలుస్తోంది. రెండు నెలల తర్వాత తొలిసారి ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ఉదయం 7.44 నిమిషాల నుంచి 8.22 నిమిషాల మధ్య ఫైరింగ్ జరిగినట్లు సౌత్ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. ఆ మిస్సైల్స్ సుమారు 300 కిలోమీటర్ల దూరం ప్రయాణించాయి.

ఆ తర్వాత అవి తూర్పు స ముద్రం(సీ ఆఫ్ జపాన్)లో ల్యాండ్ అయ్యాయి.ఉత్తర కొరియా కనీసం మూడు క్షిపణులను ప్రయోగించి ఉంటుందని భావిస్తున్నారు. కేఎన్-24 మిస్సైల్స్ తరహాలో అవి ప్రయా ణించినట్లు అంచనా వేస్తున్నారు. కేఎన్-24.. సాలిడ్ ఫ్యూయల్ బాలిస్టిక్ మిస్సైల్. అది సు మారు 410 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఆ మిస్సైల్ దాదాపు 500 కేజీల బరు వున్న పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. ఉత్తర కొరియా నిర్వహించిన మిస్సైల్ పరీక్షలను జపాన్ ప్రధాని కిషిద ఖండించారు.

# ఢిల్లీలో ఆర్సీబీకి తొలి ట్రోఫీ..

## బెంగళూరులో అభిమానుల రచ్చ.. రాత్రంతా వీధుల్లోనే..



**న్యూఢిల్లీ:** పదిహేడేండ్లుగా పురుషుల జట్టు సాధించలేని అద్భుతాన్ని మహిళలు దక్కించుకోవడంతో బెంగళూరు అభిమానుల ఆనందానికి అవధు ల్లేకుండా పోయింది. ఆదివారం రాత్రి ఢిల్లీ లోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టును చిత్తుచేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. తొలి ట్రోఫీని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ.. డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ టైటిల్ నెగ్గడంతో బెంగళూరులో అభిమానులు వీధుల్లోకి వచ్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బెంగళూరు పుర వీధుల్లోకి వచ్చి స్వీట్లు పంచుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ సంతోషంగా గడిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.బెంగళూరులోని శివాజీ నగర్, చర్చ్ స్ట్రీట్, ఎంజీ రోడ్, సప్తపురతో పాటు ఇతర ప్రాంతాల్లో అభిమానులు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి ఆర్సీబీ విక్టరీని సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానుల కోసం కొన్ని హోటల్స్,
మాల్స్‌తో పాటు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రత్యేకంగా స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పెద్ద ఎత్తున జనం ఆ ప్రాంతాల్లో గుమిగూడారు. ఢిల్లీ ఇన్నింగ్స్ నామమాత్రపు స్కోరుకే పరిమితం కావడంతోనే అభిమానుల్లో జోష్ మొదలైంది. విజయం లాంఛనమే అని తేలడంతో ఫ్యాన్స్ పార్టీ మూడ్‌లోకి వెళ్లిపోయారు.ఈ మ్యాచ్‌లో ఢిల్లీని 113 పరుగులకే పరిమితం చేసిన ఆర్సీబీ.. లక్ష్యాన్ని ఆఖరి ఓవర్లో ఛేదించింది. కెప్టెన్, ఓపెనర్ స్మృతి మంధాన , సోఫీ డివైన్, ఎల్లీస్ పెర్రీలు సమ యోచిత ఇన్నింగ్స్‌లు ఆడారు. అంతకుముందు ఢిల్లీ ఇన్నింగ్స్‌ను సోఫీ మొలినెక్స్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభన కుప్పకూల్చారు.

# అఫ్గాన్‌పై అర్ధరాత్రి పాక్ వైమానిక దాడులు..

## 8 మంది దుర్మరణం, పలు నివాసాలు ధ్వంసం



**అఫ్గానిస్థాన్ :**అఫ్గానిస్థాన్‌పై అర్ధరాత్రి పాకిస్థాన్ సైన్యం వైమానిక దాడులకు పాల్పడింది. అఫ్గాని స్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌లోగల బర్మాల్ జిల్లాలో, ఖోస్ట్ ప్రావిన్స్‌లోగల సెపెరా జిల్లా లోని అఫ్గాన్ దుబాయ్ ఏరియాలో ఈ వైమా నిక దాడులు జరిగాయి. సాధారణ పౌర నివా సాలే లక్ష్యంగా పాకిస్థాన్ ఈ వైమానిక దాడు లకు పాల్పడింది. తాలిబన్‌ల ఏలుబడిలో ఉన్న అఫ్గానిస్థాన్ అధికార ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ ఈ విషయాన్ని వెల్లడించారు.పాకిస్థాన్ వైమానిక దాడుల్లో పక్తికా ప్రావిన్స్‌లోని ఆరుగురు దుర్మరణం పాలయ్యారని, వారిలో ముగ్గురు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ముజాహిద్ తెలిపారు. అదేవిధంగా ఖోస్ట్ ప్రావిన్స్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుని మరో ఇద్దరు మహిళలు మరణించారని చెప్పారు. కాగా ఈ దాడులను ఇస్లామిక్ ఎమిరేట్స్ ఆఫ్ అఫ్గానిస్థాన్ తీవ్రంగా ఖండించింది. అర్ధరాత్రి 3 గంటల సమయంలో ఈ వైమానిక దాడులు జరిగాయి.

# రష్యా ఎన్నికల్లో అణిచివేత, బెదిరింపులు: ఈయూ



**న్యూఢిల్లీ:** రష్యా ఎన్నికలపై యురోపియన్ యూనియన్ కామెంట్ చేసింది. ఆ ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదని ఫారిన్ పాలసీ చీఫ్ జోసెఫ్ బోర్నెల్ తెలిపారు. ఆ ఎన్నికల్లో అణిచివేత, బెదిరింపులకు పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. రష్యా ఎన్నికల ఫలితాలపై త్వరలోనే 27 ఈయూ సభ్యదేశాలు సంయుక్త ప్రకటన చేయనున్నాయి. తాజాగా ముగిసిన దేశాధ్యక్ష ఎన్నికల్లో వ్లాదిమిర్ పుతిన్ విజయం సాధించారు. అయిదోసారి ఆయన దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఇంటి నుంచి పనిచేసే ఉద్యోగులకు పదోన్నతుల్లో కోత : డెల్ నిర్ణయంపై ఉద్యోగుల షాక్

**హైదరాబాద్ :** రిమోట్ వర్కర్లకు ప్రముఖ ల్యాప్‌టాప్ బ్రాండ్ డెల్ గట్టి షాక్ ఇచ్చింది. ఇంటి నుంచి పనిచేసే ఉద్యోగులను ప్రమోషన్స్‌లో పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది. కోవిడ్-19 మహ మ్మారి కంటే ముందుగానే డెల్ హైబ్రిడ్ వర్క్ కల్చర్‌ను అనుసరిస్తోంది. దాదాపు పది, పన్నెండేండ్ల నుంచి హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను డెల్ అనుసరిస్తోంది. అయితే ప్రస్తుతం ఉద్యోగులంతా విధిగా తిరిగి కార్యాలయాల నుంచి పనిచేయాలనే నిబంధలను కఠినంగా అమలు చేస్తోంది.హైబ్రిడ్ ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజుల పాటు కార్యాలయాల నుంచి పనిచేయాలని డెల్ ఇటీవల ఉద్యోగులకు మెమో జారీ చేసింది. రిమోట్ వర్కర్లు పదోన్నతులు రావని, కంపెనీలో అం తర్గతంగా రోల్స్ మార్చేందుకు అనుమతించబోమని కంపెనీ స్పష్టం చేసింది. డెల్ పని గురించే ఆలోచిస్తుందని, లొకేషన్ గురించి కాదని, ప్రతి టీమ్‌లోనూ 10 నుంచి 15 శాతం ఉద్యోగులు రిమోట్ వర్కర్లేనని ఓ సీనియర్ ఉద్యోగి తెలిపారు.డెల్ నూతన నిబంధన డెల్ ఉద్యోగులను షా క్‌కు గురిచేసిందని చెప్పుకొచ్చారు. డెల్ తన విధానంలో భారీ మార్పు తీసుకురావడం పట్ల ఉద్యో గులు కలత చెందుతున్నారు. ఉద్యోగులందరూ ఇంటి నుంచి పనిచేసే విధానానికి డెల్ బాస్ మై ఖేల్ డెల్ సానుకూలంగా ఉండేవారు. కార్యాలయాలకు తిరిగి రావాలని ఇతర కంపెనీలు వారి ఉద్యోగులను ఒత్తిడి చేయడం సరైంది కాదని కూడా మైఖేల్ డెల్ చెబుతుండేవారు. అయితే డెల్ యూటర్న్ తీసుకోవడం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నూతన ఆలోచనలతో ముం దుకొచ్చేందుకు ఉద్యోగులు కార్యాలయాల్లో




ఉండాలని, ఇది కంపెనీకి మేలు చేస్తుందని నూతన నిబంధనలను డెల్ సమర్థించుకుంటోంది.

# తెలంగాణ జిల్లాల్లో మరో మూడురోజులు వడగండ్లు.. హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ..

**హైదరాబాద్ :** తెలంగాణలో పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల ఈదురుగాలులతో వానలు పడుతున్నాయి. మరికొన్ని చోట్ల వడగండ్లు పడడంతో రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడురోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు పడే సూచనలున్నాయని ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.సోమవారం నుంచి మంగళవారం వరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మంగళవారం నుంచి బుధవారం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఈ నెల 20 నుంచి 21 ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఓ వైపు ఎండలతో జనం అల్లాడుతుండగా.. పలుచోట్ల



ఆకాశం మేఘావృతమై చల్లగా మారడంతో జనం ఊపిరిపీల్చుకుంటున్నారు. మరో వైపు అకాల వర్షాలకు రైతులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. పలుచోట్ల మామిడి, జామకాయలు నేలరాలుతున్నాయి. మక్క, జొన్న పంటలు దెబ్బతింటున్నాయి.

# ప్యాకేజీల కోసం కాదు.. ప్రజాసేవ కోసమే బీఆర్ఎస్‌లోకి

## : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఇవాళ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్పీ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ భవన్‌కు సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకత్వానికి హృదయపూర్వక వందనాలు. నన్ను నమ్మి చివరి వరకు నాతో ప్రయాణం చేసేందుకు వచ్చిన ఆప్తులకు కూడా ధన్యవాదాలు. నన్ను అక్కున చేర్చుకుని ఇంత దూరం నడిపించిన తెలంగాణ ప్రజానీకానికి పాదాభివందనాలు తెలిపారు ఆర్ఎస్పీ.తెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటేతెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటే.



ప్రాణహిత, గోదావరి నదులు కలిసినట్లు, కృష్ణా, తుంగభద్ర నదులు ఏ విధంగా కలుస్తాయో.. ఆ మాదిరిగానే తెలంగాణ వాదం, బహుజన వాదం ఒక్కటే. తరతరాలుగా అణిచివేతకు గురైన తెలంగాణకు కేసీఆర్ విముక్తి కల్పించారు. బహుజనులు కూడా అణిచివేతకు గురయ్యారు. వారికి విముక్తి కల్పించి వారిని వెలుగు వైపు నడిపించింది బహుజన వాదం అని ఆర్ఎస్పీ తెలిపారు.కేసీఆర్ అధికారంలో లేరు.. కానీ ప్రజల గుండెల్లో ఉన్నారు..కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గత పదేండ్లలో స్వర్ణయుగాన్ని చూసింది. తెలంగాణ అభివృద్ధి కోసం గొప్ప పునాది వేయబడింది. కేసీఆర్ అధికారంలో లేరు కానీ ప్రజల గుండెల్లో ఉన్నారు. చాలా మంది చాలా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌ను వీడి వెళ్లిపోతున్నారు. కానీ మీరు బలగంగా వచ్చారని బీఆర్ఎస్ సీనియర్లు అన్నారు. బహుజన వాదం అంటే స్వార్థపరులు ఉండేది కాదు. బహుజనులు స్వార్థం కోసం రారు. సంపాదన కోసం రారు. బహుజన వాదులంతా కేసీఆర్ వెంట నడవాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకుని వచ్చాం అని ఆర్ఎస్పీ తెలిపారు.నా గుండెల్లో బహుజన వాదం ఉంది..ఈ మూడేండ్లు తన వెంటన నడించిన వారందరికీ చెబుతున్నాను. నా గుండెల్లో బహుజన వాదం ఉంది. మహనీయుల త్యాగాలు ఉన్నాయి. తెలంగాణ అమరవీరుల త్యాగాల సారాంశం ఉన్నది. వారు చూపించిన దిశ వైపే నడుస్తాను. నాలో ఎలాంటి స్వార్థం లేదు. దయచేసి నన్ను అర్థం చేసుకోండి. నా గుండెల్లో త్యాగధనులు చూపించిన దిశనే ఉంది. ఆ దిశలోనే నడుస్తాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# సత్యేందర్ జైన్ జైలుకే..!

## రెగ్యులర్ బెయిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ మంత్రికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ సందర్భంగా కోర్టు ఆయన వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే ఆయన లొంగిపోవాల్సి రానున్నది. సత్యేందర్ జైన్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, ఈడీ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్ ధర్మాసనం ఎదుటన వాదనలు వినిపించగా..



సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది డిసెంబర్ 14న కోర్టు మాజీ మంత్రికి ఆరోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది.2023, మే 26న మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జనవరి 8 వరకు పొడిగిస్తూ వచ్చింది. రెగ్యులర్ బెయిల్‌పై 2023 ఏప్రిల్ 6న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ ఆరోపణలపై మే 30, 2022న ఆప్ నేతను ఈడీ అరెస్టు చేసింది. అవినీతి నిరోధక చట్టం కింద జైన్‌పై 2017లో సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఆయనపై చర్యలు తీసుకున్నది. సీబీఐ కేసులో ఆయనకు ట్రయల్ కోర్టు 2019 సెప్టెంబర్ 6న రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

# వెయిట్ చేయలేకపోతున్నా..

# అక్షయ్ కుమార్‌తో ఫైట్‌పై పృథ్వీరాజ్ సుకుమారన్



బాలీవుడ్ నుంచి త్వరలో థియేటర్లలో సందడి చేయబోతున్న మల్టీస్టారర్ 'బడే మియాన్ చోటే మియాన్' అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఈద్ కానుకగా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ సినిమా పట్ల ఎంత ఎక్జయిటింగ్‌గా ఉన్నాడో చెప్పాడు. అక్షయ్‌కుమార్ సార్‌తో పోటీ పడి మరీ నటించిన ఈ సినిమా ఎప్పెడెప్పుడొస్తుందా..? అని ఎదురుచూస్తున్నా. ఈద్ వరకు వేచి ఉండలేకపోతున్నానన్నాడు. బడే మియాన్ చోటే మియాన్ ట్రైలర్ మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో మానుషి ఛిల్లార్, అలయ ఎఫ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో వచ్చే ఓ సాంగ్‌ను డెడ్ సీ బీచ్‌లో షూట్ చేస్తున్న విజువల్స్ కూడా ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. బడే మియాన్ చోటే మియాన్‌కు సెన్సార్ బోర్డు (సీబీఎఫ్‌సీ) యూఏ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్లు, అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ఆర్మీ గెటప్‌లో యాక్షన్ మోడ్‌లో ఉన్న స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ మూవీలో ఈ చిత్రాన్ని పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆజ్ ఫిలింస్ సంస్థలు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీని హిందీతోపాటు అన్ని దక్షిణాది భాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# ఇదేం బాడీ అయ్యా..

# కోలీవుడ్ హీరో ఫిట్‌నెస్‌కు నెటిజన్స్ ఫిదా

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూ తనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య . ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ప్రస్తుతం మిస్టర్ ఎక్స్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ కోసం చాలా కష్టపడుతున్నాడు ఆర్య. ఈ సినిమా గతేడాది సెప్టెంబర్‌లో ప్రారంభంకాగా..

అప్పటినుంచి మూవీ కోసం నిరంతరం శ్రమిస్తునే ఉన్నాడు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ షెడ్యూల్ నుంచి చివరి షెడ్యూల్ వరకు

తన బాడీ మేక్‌ఓవర్ పై ప్రత్యేక పోస్ట్ పెట్టాడు. 2023 ఏప్రిల్‌లో మిస్టర్ ఎక్స్ షూటింగ్ స్టార్ట్ అయినప్పటి నుంచి.. 2024 మార్చిలో చివరి షెడ్యూల్ వరకు నా లుక్ ఇలా ఉంది అంటూ ఫోటోలు షేర్ చేశాడు. ఇక ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు ఆర్య ఫిట్‌నెస్‌కు ఫిదా అయిపోయి వాట్ ఏ ట్రాన్స్‌ఫర్మేషన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక మిస్టర్ ఎక్స్ సినిమాకు మను ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ హీరో గౌతమ్ కార్తిక్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.





# సీక్వెల్‌తో రెడీ అంటోన్న నాగచైతన్య.. వివరాలివే

కథాబలమున్న సినిమాలతో సినిమాలు చేసే హీరోల్లో టాప్‌లో ఉంటాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య . హిట్, ఫెయిల్యూర్ టాక్‌తో సంబంధం లేకుండా కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటాడు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో చైతూ నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత . తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో గతేడాది డిసెంబర్ 1న విడుదలైంది. సాలిడ్ వ్యూయర్ షిప్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తాజా అప్‌డేట్ ప్రకారం ధూత సీక్వెల్ రెడీ అవుతోంది. సీక్వెల్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను మార్చి 19న వెల్లడించనున్నారని ఫిలింనగర్ సర్కిల్ టాక్. అమెజాన్ ప్రైమ్ వీడియో 2024లో కంటెంట్ ఎలా ఉండబోతుందో మార్చి 19న తెలియజేయనుందట. ఇదే రోజు ధూత 2తోపాటు అమెజాన్ ప్రైమ్ నుంచి పలు అప్‌డేట్స్ కూడా ఉండబోతున్నాయని వార్తలు వస్తుండగా.. మరికొన్ని గంటల్లో దీనిపై క్లారిటీ రానుంది. ఫస్ట్ పార్టులో ప్రియా భవానీ శంకర్, పార్వతీ తిరువొతు, ప్రాచీ దేశాయ్, పశుపతి, రవీంద్ర విజయ్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై శరత్ మరార్ సీక్వెల్‌ను తెరకెక్కించనున్నారు. మరి సీక్వెల్‌లో ఎవరెవరు కనిపించబోతున్నారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. నాగచైతన్య ప్రస్తుతం చందూమొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రానికి తండేల్ టైటిల్‌ను ఫిక్స్ చేయగా.. ఇప్పటికే విడుదల చేసిన తండేల్ ఫస్ట్ లుక్‌లో చైతూ ఫిషర్‌మెన్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు.



ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది.

## తగ్గేదేలే.. అప్పుడే మోహన్ లాల్ 360 క్రేజీ అప్‌డేట్



వయస్సుతో సంబంధం లేకుండా కుర్ర హీరోలు సైతం షాకయ్యేలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జెట్ స్పీడులో దూసుకెళ్తున్నాడు మలయాళ హీరో మోహన్ లాల్ . ఇప్పటికే వరుస సిని మాలను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ హీరో ఖాతాలో మరో క్రేజ్ ప్రాజెక్టు చేరిపోయింది. మోహన్ లాల్ కొత్త ప్రాజెక్ట్ 360 సం బంధించిన వార్తను ఇవాళ సాయంత్రం 6 గంటలకు వెల్లడించనున్నారు మేకర్స్. ఇంతకీ మోహన్ లాల్ కొత్త సినిమా డైరె క్టర్ ఎవరు, ఏ జోనర్‌లో సినిమా రాబో తుంది.. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలేంటనేదానిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మోహన్ లాల్ ఖాతాలో వృషభ, సినిమాలున్నాయి. ఇప్పటికే ఆయా సినిమాల నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఫస్ట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. మోహన్ లాల్ నంద కిశోర్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం వృషభ కూడా నటిస్తున్నాడు.

# నాగార్జున నా సామి రంగను థియేటర్‌లో మిస్సయ్యారా..?



2024లో సంక్రాంతి బరిలో నిలిచి మంచి విజయం అందుకున్న చిత్రం నా సామి రంగ . కొరియోగ్రఫర్ విజయ్ బిన్ని డైరెక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున లీడ్ రోల్‌లో నటించగా.. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రలు పోషించారు. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది.

డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా మంచి స్పందన రాబట్టుకుంది. థియేటర్, ఓటీటీ ప్లాట్‌ఫాంలో ఈ సినిమాను మిస్సయిన వారి కోసం వరల్డ్ టీవీ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. నా సామి రంగ స్టార్ మాలో మార్చి 24 సాయంత్రం 6 గంటలకు ప్రీమియర్ కానుంది. మరి ఈ చిత్రాన్ని టీవీ ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారనేది తెలియాల్సి ఉంది. ఈ చిత్రంలో నాగార్జున, ఆషికా రంగనాథ్ మధ్య వచ్చే ఎత్తుకెళ్లిపో వాలనిపిస్తుందే పాట సినిమాకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక నా సామి రంగ టైటిల్, ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ వీడియో.. ఇలా ప్రతీది సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేయడంలో కీ రోల్ పోషించాయి. ఈ మూవీలో ఆషికా రంగనాథ్ అచ్చ తెలుగు అమ్మాయిలా లంగావోణిలో వరలక్ష్మిగా ఈ మూవీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రానికి ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించగా.. ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి తెరకెక్కించారు. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కించిన ఈ మూవీకి ప్రసన్నకుమార్ బెజవాడ కథ అందించాడు. నాగార్జున సిల్వర్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడని విధంగా మాస్ అవతార్‌లో సరికొత్తగా చూపించడంలో డైరెక్టర్ విజయ్ బిన్ని సక్సెస్ అయ్యాడని సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌తో క్లారిటీ వచ్చేసింది.

# మరో కొత్త మల్టీప్లెక్స్ ప్లాన్ చేస్తున్న అల్లు అర్జున్.. ఈసారి ఎక్కడంటే.?



టాలీవుడ్ స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అగ్ర హీరోలు మహేష్‌బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్‌లు మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంటర్ అవ్వగా తాజాగా రవితేజ కూడా మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ఈ మాస్ హీరో ఏషియన్ సంస్థతో కలిసి సినిమాస్ అనే మల్టీప్లెక్స్ కట్టబోతున్నట్టు సమాచారం. ఇదిలావుంటే అల్లుఅర్జున్ కొత్తగా మరో మల్టీప్లెక్స్ ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లోని అమీర్‌పేట్‌లో సినిమాస్ పేరిట మల్టీప్లెక్స్ బన్నీ తాజాగా మరో మల్టీప్లెక్స్ ప్లాన్ చేస్తున్నాడు. అయితే ఇప్పుడు తెలంగాణలో కాదు ఏపీలో. అవును వైజాగ్‌లో అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వైజాగ్‌లో కొత్తగా కడుతున్న ఇనార్బిట్ మాల్‌లో ఆసియన్ సంస్థతో కలిసి హైదరాబాద్‌లో ఉన్నట్లే మల్టీప్లెక్స్ కట్టిస్తున్నారట. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఇంతకు ము ందు మహేష్‌బాబు, విజయ్ దేవర కొండ, అల్లు అర్జున్‌లు ఎంట్రీ ఇచ్చారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఏషియన్ సంస్థతో కలిసి మల్టీప్లెక్స్ కట్టి బాగా సక్సెస్ అయ్యారు. ఇక మహేష్ తర్వాత రౌడి హీరో విజయ్ దేవరకొండ మహబూబ్ నగర్‌లో సినిమాస్ అనే పేరుతో మల్టీప్లెక్స్ స్థాపించి సక్సెస్ అయ్యాడు. వీరిద్దరి తరువాత అల్లు అర్జున్ కూడా సినిమాస్ అని హైదరాబాద్ అమీర్‌పేట్‌లో మల్టీప్లెక్స్ ప్రారంభించాడు. ఇక మాస్ హీరో రవితేజ ఏషియన్ సంస్థతో కలిసి సినిమాస్ నిర్మిస్తుండగా.. ఇది హైదరాబాద్ దిల్‌సుఖ్ నగర్‌లోని వెంకటాద్రి థియేటర్‌ను కూల్చి మల్టీప్లెక్స్‌గా కడుతున్నట్లు టాక్ నడుస్తుంది. ఇందులో మొత్తం ఐదు స్క్రీన్లు ఉండనున్నట్లు టాక్.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com